

కంది : చెర్లగూడెం గ్రామంలో మాట్లాడుతున్న చింతా ప్రభాకర్

# బీఆర్ఎస్‌తోనే ప్రగతి

- కాంగ్రెస్ ఎమ్మెల్యే ఎక్కడ ఉన్నాడు?
- ఐదేండ్లలో ఐదు ఊర్లకు వచ్చిండా?
- ఓట్ల కోసం వస్తే గుణపాఠం చెప్పాలి
- సీఎం కేసీఆర్‌తోనే ఊరూరా అభివృద్ధి
- బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్
- ఇంటింటికీ గులాబీ శ్రేణుల ప్రచారం


కంది : చెర్లగూడెంలో చింతా ప్రభాకర్‌కు తిలకం దిద్ది స్వాగతం పలుకుతున్న మహిళలు

కంది/ సంగారెడ్డి అర్బన్/ సంగారెడ్డి/ సదాశివపేట, నవంబర్ 20 : బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని చూసి ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీలో గెలి పించాలని బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ కోరారు. సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు నిత్యం అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సోమవారం కంది మండలంలోని ఉత్తర్‌పల్లి, మక్త అల్లూర్, కాశీపూర్, కలివేముల, చెర్లగూడెం, తోపుగొండ, జుల్కల్, ఎద్దుమైలారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వచ్చిన చింతా ప్రభాకర్‌కు మహిళలు తిలకం దిద్ది, మంగళహారతులు ఇచ్చి, స్వాగతం పలికారు. ర్యాలీగా గ్రామాల్లో తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాతే గ్రామాలు అన్ని విధాలా అభివృద్ధి చెందాయన్నారు. జరిగిన అభివృద్ధి కండ్ల ముందు ఉందని, ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయ మాటలను నమ్మొద్దన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలవుతున్న సంక్షే మ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, ఎన్నికల తర్వాత నూతన పథకాలు అమలవుతాయని గుర్తుచేశారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. కంది మండలం నుంచి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. పది రోజులు మీరు నా కోసం కష్టపడండి, ఐదేండ్లు నేను మీ కోసం కష్టపడుతానని చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. ఉత్తర్‌పల్లి, మక్త అల్లూర్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. చెర్లగూడెం గ్రామంలో పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి ప్రచారం చేశారు.

ప్రచార కార్యక్రమాల్లో ఎంపీపీ సరళాపుల్లారెడ్డి, జడ్పీటీసీ కొండల్‌రెడ్డి, సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ కృష్ణాగౌడ్, సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ ఖాజాఖాన్, బీఆర్ఎస్ కంది మండలాధ్యక్షులు మధుసూధన్‌రెడ్డి, నాయకులు చిల్వేరి ప్రభాకర్, రాంరెడ్డి, డాక్టర్ శ్రీహరి, మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు బాలయ్య, నాగరాజు, గోపాల్‌రెడ్డి, జుల్కల్ మైనార్టీ నాయకుడే ఎండీ జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ కార్యకర్తలతో 'చింతా' సమావేశం

సంగారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్ నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని చింతా ప్రభాకర్ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మట్లాడుతూ.. ప్రతి కార్యకర్త ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత ఎమ్మెల్యే అసమర్థ పనితీరును ప్రజలకు వివరించాలన్నారు. ఐదు సంవత్సరాల నుంచి ప్రజలకు కనిపించకుండా పోయి చిల్లర రాజకీయలు చేస్తూ అభివృద్ధిని విస్మరించిన వ్యక్తి జగ్గారెడ్డి అని విమర్శించారు. ఐదేండ్లుగా ఎమ్మెల్యేగా కనీసం ఐదు ఊర్లకు వెళ్లలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలను ఎండకట్టాలని పిలుపునిచ్చారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా ఐదేండ్లలో సంగారెడ్డికి ఐదుసార్లు కూడా రాని వ్యక్తి జగ్గారెడ్డి అన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలి ఉనికి కోసమే రాజకీయాలు చేశాడని విమర్శించారు. జగ్గారెడ్డికి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. చింతా ప్రభాకర్‌తోనే సంగారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి చెందు తుందని ప్రజలకు వివరించాలని కోరారు.

### ★ చింతా ప్రభాకర్‌కు చిన్నారుల ఘనస్వాగతం

సంగారెడ్డి మండలం తొపుగొండ గ్రామంలో బీఆర్ఎస్ ప్రచారంలో చిన్నారులు పాలుపంచుకున్నారు. చింతా ప్రభాకర్ ఎన్నికల ప్రచారానికి తొపుగొండ గ్రామానికి చేరుకోగానే చిన్నారులు గులాబీ కండువా, గులాబీ టోపీ ధరించి స్వాగతం పలికారు. దీంతో చింతా ప్రభాకర్ ఆనందానికి అవధి లేదు. తనకు భారీ స్వాగతం పలికిన చిన్నారులను అభినందించి, చదువుకుని ఉన్నతస్థానాలకు చేరుకోవాలని సూచించారు.

### తండ్రి కోసం.. తనయుడి ప్రచారం

సదాశివపేటలోని 25వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ తనయుడు సాయినాథ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయినాథ్ మాట్లాడుతూ కులవృత్తులకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారన్నారు. రజకులకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇచ్చి, వెలుగులు నింపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను గెలిపించాలన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకుడు సోమశేఖర్ ఉన్నారు.

### పొలాలకు వెళ్లి.. వ్యవసాయ కూలీలతో ప్రచారం

కొండాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. మాచేపల్లి గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తలు పంటపొలాల్లో వ్యవసాయ కూలీలకు దగ్గరకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలను కూలీలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు జయేందర్, రాజు, సునీల్, రమేశ్, నరేశ్ పాల్గొన్నారు.


కంది : డప్పు చప్పుళ్లతో చింతా ప్రభాకర్ ఎన్నికల ప్రచార ర్యాలీ


**బహిరంగ ప్రకటన**

తేది:20-11-2023

ఇందుమూలముగా సమస్త ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా నా క్లయింటు కీ||శే|| సుంకు రాజేశ్ గారు తేది: 21-05-2021 నాడు చనిపోయినారు. తదుపరి నా క్లయింట్లు గౌరవ స్పెషల్ ఎక్సైజ్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, సంగారెడ్డి నందు ఓ.యస్.నెం. 1899/2022 యందు ఫ్యామిలి మెంబర్స్ కం సక్సెషన్ పిటిషన్ దాఖలు చేసినారు. ఇట్టి కేసులో కుటుంబ వారసులుగా 1) సుంకు సుబ్బారావు, 2) సుంకు విజయ, 3) సుంకు స్వర్ణలత, 4) సుంకు ప్రియాంజలి, 5) సుంకు చైతన్య దేవక్ గార్లు నివాసము: విల్లా నం. 103, సింఫని కాలనీ, పటాన్‌చెరు టౌన్, సంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్రం నందు నివసిస్తున్నారు. ఇట్టి దావా (కేసు)లో పైన తెలిపిన వారు తప్ప ఇంకా వేరే ఏవరైనా వారసులుగా ఉంటే నేటి నుండి 7 దినముల లోపల క్రింది చిరునామాకు తెలియజేయండి.

ఇట్లు
**యం.విజయ్ రాజ్, టి. రాధ,** అడ్వకేట్స్
విల్లా నం. 116, సింఫని పార్క్ హోమ్స్
కాలనీ, పటాన్‌చెరు టౌన్, సంగారెడ్డి
జిల్లా. సెల్: **7207771008**



సదాశివపేట : బట్టలకు ఇస్త్రీ చేస్తూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు చింతా సాయినాథ్


సంగారెడ్డి : తొపుగొండలో గులాబీ కండువా, టోపీ ధరించి చింతా ప్రభాకర్‌కు చిన్నారుల స్వాగతం


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
**NT-314452**

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



కొండాపూర్ : మాచేపల్లి గ్రామంలో వ్యవసాయ కూలీలకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరిస్తున్న యువకులు


మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657